### శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో...

# గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి..





కడప కలెక్టరేట్ , ఆగస్టు 19 : ప్రభాత వార్త:

శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో.. వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లాలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన.. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీకగా మన జిల్లా ప్రసిద్ధి చెందింది.. అన్ని మతాల ప్రజల సహకారంతో..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఉత్సవాలు విజయవంతం చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ మట్టివిగ్రహాలనే పూజించాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు మాత్రమే సౌండ్ సిస్టం ఏర్పాటుచేసుకోవాలని ఉత్సవ నిర్వాహకులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత భద్రతను దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో గజ ఈతగాళ్లను, సిద్ధంగా ఉంచాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. రిస్కీ బోట్స్ ను మేజర్ నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు..బారికేడింగ్, లైటింగ్, శానిటేషన్ చక్కగా ఉండాలని, అగ్నిమాపక యంత్రాలు, పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని, నిమజ్జనానికి వెళ్లే దారిలో, సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను ప్రణాళికాబద్ధంగా ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ తీగలు, కేబుల్ వైర్ లు అడ్డు రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో క్రేన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అలాగే.. అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి.. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వలన్నారు. అనవసరమైన విషయాలను అత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో యువత పోస్ట్ చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే ముఖ్యంగా యువతకు సెన్సిటివ్ సమస్యలపై స్పెషల్ మీటింగ్ లు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.ఇందులో యూత్ కమిటీలను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా నిమర్జనం స్థలాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. ముందుగా గుర్తించిన ప్రాంతాల్లో మాత్రమే నిమర్జనం జరిగే లాగా అధికారులు చూడాలన్నారు. డివిజన్ స్థాయిలో కోఆర్డినేట్ మీటింగ్ నిర్వహించాలన్నారు.108, మెడికల్ క్యాంపులను ఏర్పాటు వైద్యాధికారులు ఏర్పాటు చేయాలన్నారు.మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించాలన్నారు.గ్రామ పంచాయతీలో ప్రాంతాల్లో వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ పై పూర్తి దృష్టి సారించాలన్నారు.కడప కు సంబంధించి విగ్రహా కమిటీలకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పండుగలు మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకోవడం ఆనావతిగా వస్తుందన్నారు జిల్లాలో వినాయక చవితి పండుగను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ప్రాంతాల, వీధుల వారీగా ఏర్పాటు చేస్తున్న ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ముందస్తుగా.. సంబంధిత అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను ఉత్సవ కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని.. శాంతి కమిటీ సభ్యులను ఎస్పీ కోరారు.సెన్సిటివ్ ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉత్సవ కమిటీ ఆర్గనైజర్స్ పూర్తి వివరాలు ఆన్లైన్ యాప్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. అనుమతులకు సంబంధించి పోలీస్ శాఖ ఎలాంటి రుసుము వసూలు చేయడం లేదన్నారు. పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. వినాయక ఉత్సవ పందిళ్ళ వద్ద కానిస్టేబుల్, హోంగార్డు మొదలైన భద్రత సిబ్బంది పర్యవేక్షణ తప్పకుండా ఉంటుందన్నారు. ఉత్సవాల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గణేష్ ఉత్సవాలలో పోలీసు అధికారులను ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కడపలో దాదాపు 250, ప్రొద్దుటూరులో దాదాపు 150 సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బానెడ్ వీడియోలను అరికట్టాలన్నారు. మేజర్ ప్రాంతాల్లో డ్రోన్ గస్తీ నిర్వహించాలన్నారు.ట్రబుల్ సూటార్స్ లపై నిఘా ఉంచి బైండోవర్ చేయాలన్నారు.అన్ని మతాల వారు సహకరించి గణేష్ ఉత్సవాన్ని శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణలో శాంతి భద్రతల ఏర్పాట్లపై.. పలువురు శాంతి కమిటీ సభ్యుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు జాన్ ఐర్విన్ చంద్ర మోహన్, సాయి శ్రీ,కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి,పోలీసు అధికారులు, గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ అధ్యక్షుడు మునగా సతీష్, జనరల్ సెక్రటరీ కే.వి లక్ష్మి నారాయన రెడ్డి, జిల్లా విహెచ్ పి అధ్యక్షుడు చెన్న కృష్ణా రెడ్డి, శాంతి కమిటీ సభ్యులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలిసిన మండల నాయకులు.

చిట్వేలి,ఆగస్టు 19, ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మండల వైసీపీ నాయకులు మంగళవారం రాజంపేట హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిలో రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మికర్, సుధాకర్ తదితరులున్నారు. అధైర్య పడొద్దు రానున్నది మన ప్రభుత్వమే,ప్రజల పక్షాన నిలబడి సమస్యల పట్ల ధైర్యంగా పాలక పక్షాన్ని నిలదీయాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి తమకు సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా నేతివారిపల్లి శివారెడ్డి, మహారాజపురం ప్రభాకర్, చెర్లోపల్లి వెంకటయ్యలు పాల్గొన్నారు.

## కొన్ని వర్గాల విద్యార్థుల మనోభావాలు దెబ్బతీయద్దు..

వేంపల్లి: ఆగస్టు 19 (ప్రభాతవార్త):





అక్షయపాత్ర వల్ల కొన్ని వర్గాల విద్యార్థులు మనోభావాలు దెబ్బతింటాయని అక్షయపాత్ర ట్రిబుల్ ఐటీ మెస్ నిర్వహణ ఇవ్వకూడదని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు. ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ కళాశాలలో ఏవో రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ట్రిబుల్ ఐటీ కళాశాలలో మెస్ నిర్వహణ అక్షయ పాత్రకు ఇచ్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని. అక్షయపాత్రకు ఇవ్వడం వలన విద్యార్థులకు పోషకాహారం అందకపోవచ్చు. చికెన్. గుడ్డు. వంకాయలను అక్షయపాత్ర సంస్థ మెనూలో నుండి తీసేస్తుంది. ఉల్లిపాయ. తెల్ల గడ్డ లాంటివి వాటిని కూడా ఉపయోగించరు. దీనివల్ల విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు కూడా వచ్చే దానికి అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో కొంతవరకు మధ్యాహ్న భోజన పథకం అక్షయపాత్రకు ఇవ్వడం వలన విద్యార్థులకు పోషకాహారం అందలేదని ఆరోపణలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయన్నారు. మెస్ నిర్వాహకులు కంటే అక్షయపాత్ర సంస్థ కి అధిక ధర చెల్లించాల్సిన అవసరం మరింత భారమవుతుందన్నారు. కావున ఇప్పుడు ఉన్న మెస్ నిర్వాహకులకే మిస్ బాధ్యతలు ఇచ్చి మరింత నాణ్యత పెంచే విధంగా ప్రభుత్వ అధికారులు తీసుకోవాలని ఆర్ ఎస్ యు జిల్లా కమిటీ గా మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇప్పటికే ఒంగోలు ట్రిబుల్ ఐటీ. నూజివీడు ట్రిబుల్ ఐటీ. కడప ట్రిబుల్ ఐటీ. సందర్శించామని మా దృష్టికి వచ్చిన సమస్యల పైన విజయవాడ వేదికగా విసి గారి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం ఆర్ ఎస్ యు గా మేము తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య. కడప నగర అధ్యక్షుడు గురు మోహన్. రాఘవ. భాష. కిరణ్ లు పాల్గొన్నారు.

## కడప జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడిగా కొప్పరపు సాయి శివకేశవ

పులివెందుల, ఆగస్ట్ 19 ప్రభాత వార్త:



సమాజ సేవా సమితి కడప జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడిగా మరియు రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గా కొప్పరపు సాయి శివకేశవను నియమించినట్లు సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు అడ్వకేట్ వాండ్రాసి పెంచలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడుగా మరియు రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గా ఎన్నికైన కొప్పరపు సాయి శివకేశవ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పైన అలుపెరగని పోరాటం చేస్తానని సమాజ సేవా సమితి బలోపేతకానికి కృషి చేస్తానని తనను కడప జిల్లా అధ్యక్షుడుగా రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు వాండ్రాసి పెంచలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయకుని ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

కలికిరి, ఆగస్టు 19, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామాల్లో వినాయకుని ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని కలికిరి సీఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పోలీసు స్టేషన్ ఆవరణంలో వినాయకుని మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద మైకులు, మ్యూజిక్ సిస్టం నిర్ణీత సమయం ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు నిర్ణీత సౌండ్‌తోనే ఉపయోగించాలన్నారు. అదే విధంగా విద్యుత్తు ఏర్పాటుపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటుకు అనుమతులు తీసుకొని ఆ తరువాత పోలీసు నిబంధనలు అనుసరించాలని ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, పోలీసు సిబ్బంది, వినాయక మండపాల ఏర్పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా ద్వారకనాథ్‌రెడ్డి

కలికిరి, ఆగస్టు 19, ప్రభాతవార్త:

కలికిరి మండలం వైసీపీ మండల ప్రధాన కార్యదర్శిగా కంభం ద్వారకనాథ్‌రెడ్డిని నియమిస్తూ అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కంభం ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కలికిరి మండలం వైసీపీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాజంపేట పార్లమెంటు ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో వైసీపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## బద్వేలు సీఐగా బాధ్యతలు చేపట్టిన లింగప్ప

బద్వేలు, ఆగస్టు 19 ప్రభాతవార్త :



బద్వేలు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా లింగప్ప మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రాజగోపాల్ ,ప్రొద్దుటూరు ట్రాఫిక్‌కు బదిలీకావడంతో , జమ్మలమడుగు సీఐగా విధులు నిర్వహిస్తున్న లింగప్ప, బద్వేలు సీఐగా బదిలీ అయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బద్వేలుకు బదిలీ అయిన లింగప్ప మంగళవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఉన్నతాధికారులను కలిసేందుకు వెళ్లారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను అధ్యయం చేసి పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ నాయకులు బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, రాచకొండు సుబ్బరాయుడు పలువురు కలసి పుష్ప గుచ్చాలు అందించారు.

## ప్రపంచ శాంతిని కోరుతూ మానవతా ర్యాలీ.

చిట్వేలి, ఆగస్టు 19, ప్రభాతవార్త:



ప్రపంచ శాంతిని కోరుతూ చిట్వేలి మానవతా శాఖ మంగళవారం శాంతి ర్యాలీ నిర్వహించింది. ఉన్నత పాఠశాల హెచ్ఎం దుర్గరాజు పర్యవేక్షణలో పాఠశాల నుండి విద్యార్థులతో జండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరిలోనూ ఆలోచన సరళి మారాలని, హింసను విడనాడాలని పిలుపునిచ్చారు. మానవహారంగా ఏర్పడి శాంతి కొరకు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆత్మీయ సహకార అధ్యక్షులు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి , అధ్యక్షులు తిరుమల విశ్వనాథం , చైర్మన్ సాయిరాం, కార్యదర్శి మునిరావు, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,అడ్వైజర్ బోర్డు సభ్యులు తురక రంగారెడ్డి, జనార్ధన్ రావు, సభ్యులు కామాటం వెంకటేశ్వర్లు,కావేరి చంద్ర, రచయిత నేపథ్య గాయకుడు పెంచల్ దాస్, శివ, పాఠశాల ఉపాధ్యాయులు మానవతా సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి, వనిత క్లబ్ సేవలు అభినందనీయం

### ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు

బద్వేల్ అర్బన్ ఆగస్టు 19 ప్రభాత వార్త :

బద్వేల్ పట్టణంలో గత పది సంవత్సరాలుగా వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ నిరుపేద వైశ్యులకు అండగా నిలవడం సంతోషకరమని ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు అన్నారు, మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి సన్నిధిలో వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, సెక్రటరీ బచ్చు సందీప్, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, సెక్రటరీ వసుంధర మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో పట్టణంలోని కొంత నిరుపేద వైశ్యులకు అమృత కలశం నిత్యవసర సరుకులను ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా పలువురికి అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ వాసవి, వనిత క్లబ్ సభ్యులు పలువురు ఆర్యవైశ్యుల దాతల సహాయ సహకారాలతో నిరుపేద వైశ్యులను గుర్తించి ప్రతి నెల అమృతకల్శం సరుకులు మరియు మెడికల్ క్యాంపులు, మహాలక్ష్మి దేవి అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం, తోపాటు అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు, రాబోవు రోజుల్లో కూడా నిరుపేద వైశ్యులను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయడంలో వాసవి, వనిత క్లబ్ మరెంతో ముందుండాలన్నారు, తాము కూడా నిరుపేద వైశ్యులకు అనేక రకాలుగా సేవలు అందించే విధంగా కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్ సభ్యులు తోపాటు పలువురు పాల్గొన్నారు





# సామాన్యులకు చేరువలో స్త్రీ శక్తి

### 76 శాతం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

### 8458 బస్సుల్లో ఉచితం

### ప్రభుత్వంలో పెరుగుతూ పోతున్న మంత్రి మండిపల్లి పరపతి

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)





సామాన్యులకు చేరువకు స్త్రీ శక్తి పథకం( మహిళలకు ఉచిత బస్) చేరుకుంది. ఈ ఉచిత బస్సు పథకం సూపర్ హిట్ కావడంతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డికి ప్రభుత్వం వద్ద పరపతి పెరిగింది. ఈ ఉచిత బస్సు పథకం కోసం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎన్నో సమీక్షలు జరపడం తెలిసిందే. మొత్తానికి ఈ ఉచిత బస్సు పథకం మహిళలను ఆకర్షించడంతోపాటు మహిళల మెప్పును కూడా రాష్ట్ర ప్రభుత్వం సంపాదించుకోగలిగింది. ఈ పథకం అమలకు సంబంధించి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక కసరత్తు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తున్నారు. మొత్తానికి ఉచిత బస్ పథకం మహిళలని విశేషంగా ఆకర్షిస్తున్నదన్నది సత్యం. రాష్ట్రంలో నడుపుతున్న ఆర్టీసీ బస్సుల్లో 76 శాతం బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణ వసతిని ప్రభుత్వం కల్పించింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కూటమి ప్రభుత్వము తెచ్చిన స్త్రీ శక్తి పథకం సూపర్ హిట్ కావడంతో అటు ప్రభుత్వానికి ఇటు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ప్రత్యేక గుర్తింపు లభించినట్లయ్యింది. ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ద్వారా రోజుకు దాదాపు 26.95 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి. ఉచిత బస్సు ప్రయాణంలో మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కూడా ప్రభుత్వము నుండి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మన రాష్ట్రంలో 11449 ఆర్టీసీ బస్సులు ఉంటే అందులో 8458 బస్సులని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం వినియోగించేలా ఏర్పాటు చేశారు. దాదాపుగా 80 మంది సామాన్య ప్రజలు ప్రయాణించి 5సర్వీసులు ఈ పథకం అమలు చేస్తుండడం, అంతకుమించి ఏజ్ లిమిట్ లేకుండా, రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేలా చేసిన ఏర్పాట్లు పథకం విజయవంతం అయ్యేందుకు ప్రధాన కారణమైంది. 5460 పల్లె వెలుగు, 1610 ఎక్స్‌ప్రెస్, 710 సిటీ ఆర్డినరీ, 391 అల్ట్రా పల్లె వెలుగు, 287 మెట్రో ఎక్స్‌ప్రెస్లలో ఈ ఉచిత బస్సు ప్రయాణ వసతి అమలవుతున్నది. ఇతర రాష్ట్రాలకు వెళ్లే సర్వీసులు, ఏసీ బస్సులు, వేగంగా ప్రయాణం చేయడానికి ఉపయోగించే నాన్ స్టాప్ బస్సు సర్వీసులో మాత్రమే ఉచిత బస్సు ప్రయాణ పథకానికి మినహాయింపు ఉంది. కేవలం కొన్ని సర్వీస్ లోని ఉచిత ప్రయాణం అంటూ చేస్తున్న ప్రచారాన్ని ప్రభుత్వం ఖండిస్తున్నది. రాష్ట్రంలోని 8458 ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు వర్తిస్తుండగా, ఉచిత బస్సు వర్తించని బస్సులు కేవలం 2991 బస్సులు మాత్రమే ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంటున్నది.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

జిల్లా కోపరేటివ్ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు, ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమములో రాజంపేట డి ఎల్ ఎస్ సి ఓ, ఎస్ డి ఎల్ సి ఓ, పిఎసిఎస్లులు, డిసిసి బ్యాంక్ సిబ్బంది హాజరు కావడం జరిగినది. సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలి. చట్టం 2005 నుండి అమలవుతున్నా సరైన అవగాహన లేక పౌరులు తమ హక్కులను వినియోగించలేక పోతున్నారు. అర్జీ దారుడికి సరైన సమాచారం ఇవ్వడం సిబ్బంది బాధ్యత అని తెలుసుకోవాలని సదస్సులో వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గురు ప్రకాష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ గోపికృష్ణ, నాయుడు, రమణ, డిసీసీబీమేనేజర్ రాజేష్ పైసలు పాల్గొన్నారు.

## అర్హత గల వారు ధరఖాస్తు చేసుకోవాలి

దువ్వూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:

ఇటీవల ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ ను అప్పీల్ ప్రక్రియకు అనర్హులుగా ఉన్న వారికీ నోటీసులు ఇచ్చామని వారిలో ఎవరైనా అర్హులమని భావించినట్లు అయితే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. ఇటీవల ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్లను వైద్య పరంగా పరీక్షలు నిర్వహించి మండలంలో 287 పింఛన్లు తొలగించారన్నారు. వారికందరికీ సచివాలయ సిబ్బంది నోటీసులు జారీ చేశారన్నారు. ఎవరికైనా ఇంకా అనుమానాలు ఉండి అర్హత కలిగి ఉన్నామని భావిస్తే వారు గ్రామ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి నోటీస్ తో పాటు ఆధార్ కార్డు గతంలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్ ఇతర వివరాలను తీసుకొని అక్కడ అందజేయాలన్నారు. అక్కడ అందజేస్తే అనంతరం ఎండిఓ పరిశీలనకు వస్తాయని పేర్కొన్నారు. పరిశీలించిన తర్వాత షెడ్యూల్ ప్రకారం ఆసుపత్రికి హాజరు కావాలని కోరుతూ నోటీసులు జారీ చేయబడతాయని ఆ నోటీసు అందుకున్న తర్వాత కేటాయించిన ఆసుపత్రికి వెళ్లి తిరిగి దివ్యంగా సర్టిఫికెట్ పొందాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పెన్షన్ కోల్పోయిన వారు వినియోగించుకోవాలని తెలిపారు.

# జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



రాజంపేటలో చౌక దుకాణాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

రాజంపేట, ఆగస్టు19 ప్రభాతవార్త :

డివిజన్ స్థాయి సమీక్ష సమావేశానికి హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. రాజంపేట మండలం మన్నూరు గ్రామంలోని లోని చౌక ధర దుకాణాన్ని (షాప్ నెంబర్: 1139011) జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ దుకాణ సిబ్బందిని వివిధ విషయాలు అడిగి తగు సూచనలు చేశారు. అనంతరం సంయుక్త కలెక్టర్ రాజంపేటలోని మండల స్థాయి స్టాకు గొడవను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్, స్టాక్ గోడౌన్ కు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం గోడౌన్ లోని నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం రాజంపేట మండలం మున్నూరు గ్రామానికి సంబంధించిన సర్వే నెంబరు 405 , సర్వే నెంబరు 486 లను పరిశీలించి తాసిల్దార్ కు తగు సూచనలు చేశారు. అనంతరం రాజంపేట మండలం కూచి వారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మింపబడుతున్న రెవెన్యూ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ పనులను ఆకస్మిక తనిఖీ చేసి తాసిల్దార్ కు సూచనలు ఇచ్చారు.ఈ తనిఖీ లో రాజంపేట సబ్ కలెక్టర్ భావన రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని, మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి, ఆర్ ఐ శేషం రాజు,తదితరులు పాల్గొన్నారు.



మన్నూరు పొలాల సరిహద్దులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

## నదిని తలపిస్తున్న మాచుపల్లి రహదారి

సిద్ధవటం ఆగస్టు 19 ప్రభాతవార్త



మండలంలో అధిక వర్షాల కారణంగా కడప నుండి మాచుపల్లి వెళ్లే రహదారి టక్కోలి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ దగ్గర రహదారి నదిని తలపిస్తుంది గత వైసిపి ప్రభుత్వంలో రహదారి మరమత్తుల పనులకు సంబంధించిన బిల్లులు కాంట్రాక్టర్లకు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో అర్ధాంతంగా పనులను నిలిపి వేసినారు ఏళ్ల తరబడి ఇలానే పెండింగ్‌లో ఉండడంతో వాహనదారులు ప్రజలు విద్యార్థులు మహిళలు ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ రహదారిలో ప్రయాణం చేయాలంటే నరకాన్ని అనుభవిస్తున్నారు కూటమి ప్రభుత్వం ఆర్అండ్‌బి అధికారులు చొరవ తీసుకొని ఆగిపోయిన పనులను చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవం



కల్యాణ వెంకటేశ్వరుని గ్రామోత్సవం

పెనగలూరు ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని పెనగలూరు గ్రామంలోని వడ్డీ పాలెంలో తొమ్మిదేళ్ల కిందట నిర్మించిన వెంకటేశ్వర స్వామి దేవాలయం వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరని గ్రామత్సవం వైభవంగా జరిగింది. ఇదిలా ఉండగా సోమవారం రాత్రి తురక వెంకటరమణ వెంకటసుబ్బమ్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణోత్సవం కన్నుల పండుగ జరిగింది. అంతకంటే ముందు కుంచాల నరసింహులు లక్ష్మమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీవారి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం సుగంధ ద్రవ్యాలు, సువాసన పూలతో ఘనంగా అభిషేక కార్యక్రమం జరిగింది తురక వెంకటయ్య రమణమ్మ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది కుంచాల చెన్న వెంకటసుబ్బయ్య యానాదమ్మల దంపతుల సహకారంతో గ్రామసభలో నెల్లూరు కళాకారులచే అద్భుతమైన కోలాట ప్రదర్శన జరిగింది. గ్రామసభలో భక్తులకు తురక కుమార్ వెంకట లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు బూందీ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ కార్యకర్తలు కుంచాల వేణు బతల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## అనధికార లే అవుట్లు,
# ప్లాట్లు క్రమబద్ధీకరించుకోవాలి

జమ్మలమడుగు, ఆగష్టు 19, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు అనధికార లే అవుట్లు, మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణకు నిబంధించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జమ్మలమడుగు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 30.6.25 నాటికి రిజిస్టరు అయిన అనధికార లే అవుట్లు మరియు ప్లాట్లు 14 ఓపెన్ స్పేస్ ఛార్జీలతో పాటు ఇతర నిబంధనలు వర్తిస్తాయన్నారు. అనధికార లేఅవుట్లు, ప్లాట్ల యజమానులు కనీసం రూ.10వేలు చెల్లించి హెచ్‌టీటీపీ://ఐఆర్ఎస్‌డీపీటీసీపీ.ఏపి.గో.ఇన్ వెబ్‌సైట్ నందు స్వయంగా లేదా ఎల్‌టీపీల ద్వారా ఎల్ఆర్ఎస్-2020 దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన వారు బకాయిలను చెల్లించి తుది అనుమతులు పొందాలన్నారు. లేఅవుట్లు, ప్లాట్లను విక్రయించడానికి ముందుగా ఎన్‌ఓసీ పొందడం తప్పనిసరన్నారు. అలాగే 7% ఓపెన్ స్పేస్ ఛార్జెస్ (14% ఓపెన్ ఛార్జెస్ నందు 50% రాయితీ ఇవ్వబడుతుంది) 1.9.25 లోపు పూర్తి చెల్లింపు చేసిన వారికి ఫైనలేజేషన్ ఛార్జెస్ నందు 10% రాయితీ ఇవ్వబడుతుంది. 24.10.25లోపు పూర్తి చెల్లింపు చేసిన వారికి 5% రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. చట్ట బద్ధమై భవన నిర్మాణ అనుమతులు, విద్యుత్తు, నీటి సరఫరా, డ్రైనేజీ, సివరాజ్ కనెక్షన్లు వంటి మౌలిక వసతులు ఇవ్వడం జరుగుతాయన్నారు. విస్తృత రోడ్లు, సరైన సర్కులేషన్ నెట్‌వర్క్, ఆమోదిత మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్లను అమలు చేయడం జరుగుతుందని భవిష్యత్తులో న్యాయ బద్ధమైన లావాదేవీలు, సులభమైన రిజిస్ట్రేషన్లు, భవ అనుమతులకు బ్యాంకు రుణాలు, రెగ్యులరైజ్ చేయబడిన ప్లాట్లపై మార్టిగేజ్ రుణాలు పొందవచ్చన్నారు. క్రమబద్ధీకరణ చేయబడిన ప్లాట్లు ఆమోదిత లే అవుట్ వలె పరిగణించబడుతుందని తెలిపారు. జమ్మలమడుగు పట్టణ అభివృద్ధి కోసం స్థల యజమాని, అభివృద్ధిదారు ఎల్ఆర్ఎస్-2020 గడువు లోపు దరఖాస్తు చేసి తమ స్థలాలను చట్టబద్ధంగా క్రమబద్ధీకరించుకోవాలని ఇది చివరి అవకాశమని సూచించారు.



## మెగా రుణ మేలాతో సంఘాలకు ఆర్థిక పరిపుష్టి.

తంబళ్లపల్లె ఆగస్టు 19 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె మండలం లోని ఐకెపి మహిళ సంఘ సభ్యులు మెగా రుణ మేలాలో రుణ సౌకర్యం పొంది సకాలంలో చెల్లించి భవిష్యత్తులో ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఏపీఎం గంగాధర్ సూచించారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో జరిగిన రుణ మేలాలో ఇండియన్ బ్యాంక్, శ్రీనిధి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని 22 సంఘాలకు రూ3.20 కోట్ల రుణ సౌకర్యం అందించినట్లు చెప్పారు. అదేవిధంగా పి యం జి ఎస్ వై, పథకం లో ఐదు మంది సభ్యులకు 35 శాతం సబ్సిడీతో రుణ సౌకర్యం అందిస్తున్నట్టు చెప్పారు. శ్రీనిధి మ్యూజియం మాట్లాడుతూ 20 2526 ఆర్థిక ఏడాదికి శ్రీనిధి నుండి మహిళా సంఘాలకు రూ7.04 కోట్ల రుణాలు అందివ్వడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఇప్పటికే 96 లక్షలు రుణ సౌకర్యం అందించామని ఆసక్తి గల సంఘ సభ్యులు శ్రీనిధి ద్వారా రుణం పొంది సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోసువారి పల్లి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ కుమార్, శ్రీనిధి మేనేజర్ అమరావతి, సి సి లు

## స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం ఆగస్టు 19ప్రభాతవార్త



మండల కేంద్రంలోని దిగువ పేటలోని శ్రీచంద్రశేఖర ఆలయంలో కొలువైన శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్యం స్వామివారికి మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు ఉదయం ఆలయ శుద్ధి చేసి అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని హరోం హర, హరోహర నామస్మరణలతో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు బాలస్వామి స్వామివార్లను భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బాల్య వివాహాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

పెద్దమండెం ఆగస్టు 19 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ

చైల్డ్ ప్రొటెక్షన్ పై క్రై సంస్థ బెంగళూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ ఆధ్వర్యంలో బాల కార్మికులు బాల్యవివాహాలు బడి బాట పిల్లలు వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రామానుజన్ నాయక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఐసిడిఎస్ కార్యకర్తలు ఎంఈఓ రామకృష్ణ ఎంపీడీవో శ్రీధర్కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు బాల కార్మికులు బడి బయటపిల్లలు బాలల హక్కులు తదితర వాటిపై మండలంలోని 31 గ్రామాలలో ఇప్పటికే అవగాహన కల్పించడం జరిగిందని ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ అన్నారు. పిల్లలను సాధ్యమైనంతవరకు సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలన్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్. పోక్సో చట్టాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని అన్నారు ఇందుకు మహిళా పోలీసులు గ్రామాల్లో చట్టాలపై బాల్య వివాహాలపై ప్రత్యేక చొరవ తీసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మండల కార్యదర్శి ఈ బాల్య వివాలపై నిరంతరం సరేలే చూసుకోవాలన్నారు 18 సంవత్సరాలు నిండిన మహిళలకు మాత్రమే వివాహం జరిపించాలని అందుకు వారికి ఎలాంటి ప్రమాదం ఉండదని డాక్టర్ అన్నారు పిల్లలకు అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారం ఎల్లవేళలా అందించి వారి ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బంది చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వెలుగు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇష్టపడి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు అదిరోహిస్తారు

కురబలకోట, ఆగస్టు 19 ప్రభాతవార్త :



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న వీరేంద్రనాథ్

కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని ప్రముఖ భారతీయ నవాలా రచయిత స్క్రీన్ రైటర్ దర్శకులు యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. మదనపల్లె సమీపంలోని మిట్స్ యూనివర్సిటిని ఆయన సందర్శించారు. బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కళాశాలలో జరిగిన ఎడ్యుకేషన్ కార్యక్రమంలో ఆయన ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏ విషయంలోనూ మోహమాటం పడకూడదన్నారు. మోహమాటం పడితే జీవితాంతం ప్రతి విషయంలోనూ మోహమాటం పడాల్సి వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి వేదిక భయం పోగొట్టకలిగితే ధైర్యంగా మనం వేదికపై మాట్లాడికలిగితే ప్రతి ఒక్కరిని ధైర్యంగా ఎదుర్కోగలమన్నారు. అవకాశం వచ్చినపుడు వేదికను ఉపయోగించుకోవాలన్నారు. అద్భుతమైన జ్ఞాపక శక్తిని ఎలా పెంచుకోవాలో ఆయన వివరించారు. ప్రతి ఒక్కరికి అంతర్గత శక్తి ఉంటుందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమను తాము ముందుగా ఒక్క గోల్ వేసుకొని ఉండాలన్నారు. ఒంటరిగా ఉన్నప్పుడు మన ఆలోచనా విధానలపై ఉండాలన్నారు. మన జీవితాన్ని నవ్వుతూనే పూలబాట వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటర్నల్ మేకప్, ఎక్సటర్నరల్ మేకప్‌లు ఉంటాయన్నారు. ఈ మేకప్‌లో మనం వేసే డ్రస్సు, మాటతీరు, నడుచుకునే విధానం ఇవన్నీ ఎక్సటర్నరల్ మేకప్‌లో ఉంటాయని, ఇంటర్నల్ సంకిప్తత చాలా ముక్యం అన్నారు. దానిని మరిచిపోతే తప్ప మనం ఒత్తిడికి లోనవకుండా ఉండగలమన్నారు. ప్రతి ఒక్కరికి టైమ్ మేనేజ్‌మెంటు చాలా ముక్యం అన్నారు. విద్యార్థులు భద్దకంగా ఉండకూడదని కమ్యూనికేషన్ పెంచుకోవాలన్నారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటి ప్రోచాన్సలర్ ఎన్.ద్వారకనాథ్, వైస్ చాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్, రిజిష్టర్ డాక్టర్ ప్రదీప్‌కుమార్, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్ సెక్షన్-498ఎ క్రింద కేసు నమోదు చేయుటకు అర్హులే

(ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, ఆగష్టు 19 ప్రభాతవార్త :

ట్రాన్స్‌జెండర్ మహిళ ఒక మహిళగా గుర్తించబడి ఒక పురుషుడితో వివాహ సంబంధంలో జీవిస్తున్నందున వరకట్న సంబంధిత వేధింపులు క్రూరత్వం నుండి రక్షణ కల్పించే చట్టాల నుండి ఆమెను మినహాయించలేమని జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ నొక్కి వక్కాణించారు. "ట్రాన్స్‌జెండర్ మహిళ తన భర్త లేదా అతడి బంధువులపై పిర్యాదు చేసే హక్కును కోల్పోకూడదు" అని అభిప్రాయపడుతూ తనపై, తన తల్లిదండ్రులపై ఐపిసి సెక్షన్-498ఎ క్రింద వరకట్న నిషేధ చట్టం-1961 సెక్షన్-4 క్రింద ట్రాన్స్‌జెండర్ అయిన భార్య దాఖలు చేసిన పిర్యాదును కొట్టివేయాలని కోరుతూ భర్త దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలను చేశారు. తన ట్రాన్స్‌జెండర్ గుర్తింపు గురించి పూర్తిగా తెలిసిన పిటీషనర్ తనకు హిందూ ఆచారాల ప్రకారం వివాహం చేసుకున్నానని ఆమె పేర్కొన్నారు. తన కుటుంబం నగదు, బంగారం, వెండి, విలువైన గృహోపకరణాలతో కూడిన వరకట్నం అందించిందని ఆరోపిస్తూ పెళ్లైన కొన్నాళ్ళ తరువాత భర్త తనను విడిచిపెట్టాడని, తరువాత బెదిరింపులు, అశ్లీల సందేశాలు రావడం మొదలైందని, ఈ చర్యలకు తన అత్త మామలు కారణమని తెలుపుతూ ఐపిసి సెక్షన్-498ఎ క్రింద ట్రాన్స్‌జెండర్ మహిళను మహిళగా వర్గీకరించలేమని పిటీషనర్ తరుపు న్యాయవాది తాండవ యోగేష్ వాదించారు. కుటుంబ చట్ట రక్షణలు ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు వర్తించవని వాదించడానికి సుప్రియో అలియాస్ సుప్రియ చక్రవర్తి ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా (2023) కేసులో సుప్రీం కోర్టు ఈ తీర్పును వెలుబుచ్చింది. అయితే పిర్యాదులో విచారణకు అర్హమైన తీవ్రమైన ఆరోపణలున్నాయని, కేసును ప్రాథమిక దశలోనే కొట్టివేయరాదని ఎపిపి కె.ప్రియాంక లక్ష్మీ వాదించారు. దాంతో కోర్టు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల హక్కులకు సంబంధించిన నిబంధనలను పరిశీలన చేపట్టింది. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఎదిరి యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీం కోర్టు తీర్పును ప్రస్తావిస్తూ లింగ గుర్తింపు అనేది పుట్టుకతో వస్తుందని, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు తమ లింగ గుర్తింపు హక్కును కలిగి వుంటారని బెంచ్ నొక్కి వక్కాణించింది. "ఒక ట్రాన్స్‌జెండర్‌కు మహిళ హోదాను ఆమె పునరుత్పత్తి సామర్థ్యం ఆధారంగా తిరస్కరించి ఐపిసి సెక్షన్-498ఎ క్రింద చట్ట పరమైన రక్షణను నిరాకరించడం వివక్షత అవుతుందని కోర్టు అభిప్రాయపడింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్-14, 15, 21 లను ఉల్లంఘించడమే అవుతుందని, అటువంటి వాదన మొదట్లోనే తిరస్కరించాలని కూడా కోర్టు పేర్కొనింది. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ చట్టంలోని నిబంధనలను గుర్తు చేస్తూ హిందూ వివాహ చట్టం క్రింద "వధువు" అనే పదంలో ట్రాన్స్‌జెండర్ మహిళలు కూడా ఉన్నారని ధృవీకరించిన మద్రాసు హైకోర్టు తీర్పును కూడా ప్రస్తావిస్తూ గృహ హింస చట్టం క్రింద ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు ఉపశమనం పొందవచ్చని కూడా ధర్మాసనం పునరుద్ఘాటించింది. ప్రస్తుత కేసులో భార్యను ట్రాన్స్‌జెండర్ మహిళగా గుర్తించే వైద్య ధృవీకరణ పత్రాన్ని కోర్టు అంగీకరించింది. ట్రాన్స్‌జెండర్ వ్యక్తి స్త్రీ హోదాను గురించి భర్త సమర్పించిన వాదనలను కూడా తిరస్కరించింది. రాజ్యాంగం ప్రకారం గౌరవం, గుర్తింపు, సమానత్వపు హక్కు లింగ గుర్తింపుతో సంబంధం లేకుండా అందరికీ గౌరవము, గుర్తింపు మరియు సమానత్వాన్ని కూడా సమర్థిస్తుందని ధర్మాసనం సుస్పష్టం చేసింది. పిర్యాదు సారాంశాన్ని పరిశీలించిన కోర్టు పిటీషనర్లపై క్రూరత్వం లేదా వరకట్నం డిమాండ్ల యొక్క నిర్దిష్టమైన ఆరోపణ లేదని అభిప్రాయపడింది. ఆరోపణలు సాధారమైన రీతిలో అస్పష్టంగా ఉన్నాయని నిర్దిష్టమైన ఆధారాల ద్వారా అవి ధృవీకరించబడలేదని కోర్టు స్పష్టం చేసింది. "పిటీషనర్లపై సాధారణమైన బండ ఆరోపణలు తప్ప ప్రాథమికంగా ఏ కేసు కూడా రుజువు చేయలేదు, అన్ని ఆరోపణలు అస్పష్టంగా సాధారణ స్వభావం కలిగి వున్నాయి, అందువల్ల నెంబర్ 1 నుండ 4 వరకు గల పిటీషనర్లు/ నిందితులపై చర్యలను కొనసాగించడం న్యాయ ప్రక్రియ దుర్వినియోగం తప్ప మరొకటి కాదు" అని ధర్మాసనం నొక్కి వక్కాణిస్తూ కేసును కొట్టివేస్తూ వివాహం చేసుకున్న ట్రాన్స్‌జెండర్ మహిళ కూడా తన భర్త మరియు అత్త మామలపై భారత శిక్షాస్మృతిలోని సెక్షన్-498ఎ క్రింద పిర్యాదు చేయవచ్చని హైకోర్టు ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. (విశ్వనాధన్ కృష్ణమూర్తి ఎదిరి స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ పిటీషన్ నెం.6783/2022.)

## ఫోటోగ్రఫీలో విద్యార్థికి ద్వితీయ బహుమతి

అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి



మదనపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల డిఆర్సి మీట్ మంగళవారం పీలేరులోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగింది.అక్కడ నిర్వహించిన జిల్లా స్థాయి కళాశాలల ఫోటోగ్రఫీ పోటీలలో మదనపల్లె బీసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీఎస్సీ (బోటని) చదువుతున్న విద్యార్థి ఎం.మధుసూదన్ ద్వితీయ బహుమతి సాధించాడు.కళాశాల నుండి విద్యార్థులను తీసుకొని పీలేరుకు వెళ్లిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి సమక్షంలో ఐడి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ యం. సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా మధుసూదన్ బహుమతిని అందుకున్నాడు. మధుసూదన్ ను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులందరూ కూడా ఆయా పోటీలలో కళాశాలకు ప్రాతినిధ్యం వహించి విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ శ్రీదేవి ఆకాంక్షించారు.అదేవిధంగా బహుమతి సాధించిన విద్యార్థినిని తోటి విద్యార్థులు,అధ్యాపకులు అభినందించారు.

## శ్రావణమాసంలో అమ్మవారికి విశేష పూజలు



బద్వేల్ అర్బన్ ఆగస్టు 19 ప్రభాతవార్త :

శ్రావణమాసం పురస్కరించుకొని మంగళవారం వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, సెక్రటరీ వసుంధర ట్రెజరర్ ఉరిమి పద్మ తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహాలక్ష్మి దేవి అమ్మవారికి శ్రావణ మాసం పురస్కరించుకొని వడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మహాలక్ష్మి దేవి అమ్మవారికి మెంటా వెంకట నాగేశ్వరరావు సతీమణి లక్ష్మీనారాయణమ్మ, తులసి సుబ్బారావు సతిమని వరలక్ష్మి, జూటూరు వెంకట సుమంత్ కుమార్ సతిమని గురు విశాలాక్షి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ సతీమణి వసంతలక్ష్మి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా మహాలక్ష్మి దేవి అమ్మవారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని పలువురు మహిళల చేతులమీదుగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు, శ్రావణమాసంలో అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సుఖసూచికమని వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి శ్రావణమాసం విశిష్టతను పలువురికి వివరించారు. మహాలక్ష్మీదేవి అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన పలువురు భక్తులకు ఆలయ అధ్యక్షులు పి.వి.ఎన్ ప్రసాద్. సెక్రటరీ కొలిశెట్టి రమేష్ తో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నాగలక్ష్మి, సాఫ్ట్వేర్ ఇంజనీర్ పబ్బతి సుదీప్తి (బిన్నీ ) తోపాటు మహిళలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## విహారి రెస్టారెంట్ ను ఆకస్మిక తనిఖీ..

వేంపల్లె :ఆగస్టు 19:(ప్రభాత వార్త)

స్థానిక పులివెందుల రోడ్డులో ఉన్న విహారి రెస్టారెంట్ ను ఫుడ్ సేఫ్టీ అధికారి హరిత ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం తనిఖీల్లో భాగంగా ఆమె వేంపల్లే ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విహారి రెస్టారెంట్లో అన్ని సౌకర్యలను పరిశీలించమని తెలిపారు. అలాగే ఫ్రిడ్జ్, కిచెన్ పరిశుభ్ర విషయమై క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని చెప్పారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు టెస్టింగ్ సాల్ట్, కలర్ వాడకాలపై తనిఖీలు నిర్వహించామని తెలిపారు. వంటకు సిద్ధంగా ఉంచిన ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించి శాంపుల్స్ ను స్టేట్ ఫుడ్ లాబరేటరీ కి పంపించామని తెలిపారు. రిపోర్టుల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫుడ్స్ ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, ఎస్సై తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు...



## మట్టి గణపతిని పూజిద్దాం
# పర్యావరణాన్ని రక్షిద్దాం..!!



విగ్రహాల తయారీలో నిమగ్నమైన మహిళలు.

చిట్వేలి, ఆగస్టు 19, ప్రభాతవార్త:

హిందువుల పండుగలలో తొమ్మిది రోజులు పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున ప్రతి ఊరిలో నిర్వహించే పండుగ వినాయక చవితి. గత 15 సంవత్సరాలుగా మండల పరిధిలోని ఎగువపల్లి గ్రామంలో రెండు అడుగుల మేర మట్టితో వినాయకుని విగ్రహాలను తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు సిద్దేశ్వర డ్వాక్రా సంగం సభ్యులు సుజాత, సిరి, శంకరమ్మ, రాములమ్మ, సుబ్రమణ్యం. తమ ఇంటి వద్ద వివిధ రకాల అచ్చులతో మట్టిని ఉపయోగించి బొమ్మలను తయారు చేస్తారు. అవి ఆరబెట్టి వాటికి సరైన రంగులు అద్ది రూపం తెస్తారు. ఇలా తయారైన బొమ్మలను రైల్వే కోడూరు, రాజంపేట పరిధిలోని పలు మండలాల్లో వ్యాపారులకు విక్రయిస్తారు. అంతేగాక పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ మట్టి బొమ్మలనే ఉపయోగించాలని ప్రతి ఏడాది ఉచితంగా వీరు వినాయకుని ప్రతిమలను ప్రజలకు పంచి పెడతారు. కాగా కుటుంబ సభ్యులతోపాటు పలువురికి ఉపాధి ఇస్తున్న మాలాంటి చిరు తయారుదారులకు ప్రభుత్వం రాయితీ అందించాలని వారు కోరుతున్నారు. తమ పట్ల అధికారులు, ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఐదు అడుగుల ఎత్తు గల మట్టి విగ్రహాలను తయారు చేస్తామని తక్కువ ధరకే విక్రయిస్తామని దీమా వ్యక్తపరుస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారయ్యే విగ్రహాల వల్ల పర్యావరణం కలుషితమవుతుందని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. వాటిని నీటిలో నిమజ్జనం చేసిన చోట వృద్ధి చెందే చేపలను తినడం వల్ల ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని, ఇట్టి విగ్రహాల వాడకాన్ని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా నిలిపివేయాలని పిలుపునిచ్చారు. గాజులు, కూరగాయలు, బెల్లం ఇలా వివిధ రకాల వస్తువులతో వినాయకుని ప్రతిమను ఏర్పాటు చేసుకునే వీలు ఉందని అలాంటి ధోరణి ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తయారీదారుడు సుబ్రహ్మణ్యం సూచించారు.

## వరి సాగులో
# నూతన పద్ధతులు పాటించండి

దువ్వూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:

రైతులు ఖరీఫ్ సీజన్లో మండలంలో వరి పంట ఎక్కువ సాగు చేస్తున్నారని మేలైన నూతన పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులోని రైతు సేవా కేంద్రం1లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నారు మడి 25 రోజులు అయిన తర్వాత నాటు వేసేందుకు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నారును తీసిన తర్వాత జుట్టు కత్తిరించి క్లోరో పైరిఫాస్ ను కలిపి నాటాలని అన్నారు. నాటే సమయంలో చివరి దుక్కిలో ఒక బస్తా డిఏపీ, అర బస్తా యూరియా కలిపి వినియోగించాలన్నారు. పిలక చిరు పొట్ట దశలో వాడాలని పేర్కొన్నారు. ఎటువంటి సమయంలో నత్రజనిని తక్కువగా వినియోగించుకోవాలని అన్నారు. తూర్పు, పడమర గాలి బాటలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వరి, మొక్కజొన్న, మినిము, పసుపు, ఉల్లి పంటలకు ఈ నెల 31వ తేదీ వరకు పంటల బీమా సౌకర్యం ఉందని, దీనిని రైతులు వినియోగించుకోవాలన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ ఎవరైనా రాకుండా ఉండే రైతులు ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



## మాజీ సిఎంను కలిసిన నిస్సార్‌అహ్మద్



మాజీ సిఎంను కలిసిన నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఆగస్టు 19 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నిస్సార్‌అమ్మద్ కలిశారు. మంగళవారం అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బాలిరెడ్డిగారిపల్లెలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి నిస్సార్‌అహ్మద్ స్వాగతం పలికారు. ఆకేపాటి ఎస్టేట్‌లో జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసనసభ్యులు అకేపాటి అమరనాథ్‌రెడ్డి తమ్ముడు అకేపాటి సాయిఅనురాగ్‌రెడ్డి, వర దీక్షితారెడ్డి వివాహ రిసెప్షన్‌లో పాల్గొనడానికి విచ్చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని నిస్సార్‌అహ్మద్‌న కలిశారు. ఈ సందర్భంగా నిస్సార్‌అహ్మద్‌తో మాజీ సిఎం మాట్లాడారు. ప్రజలకు చేరువుగా చేపట్టిన పార్టీ కార్యక్రమాలపై అభినందించారు.

## నిర్విరామంగా కొనసాగుతున్న అన్నదానం



కడప ఆగస్టు19 ప్రభాతవార్త

" అన్నదానం సమాదానం త్రి లోకేషు న విద్యతే" అనే సంకల్పం తో , మాజీ ఎమ్మెల్యే కందుల శివానందరెడి జ్ఞాపకార్థం, అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే భావనతో, కడప రిమ్స్ నందు ప్రతి,మంగళవారం మరియు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని కందుల విద్యాసంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2020 లో తండ్రి మరణించారని, వారి జ్ఞాపకార్థం 2024 నవంబర్ నుంచి అన్నదాన సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అనీ తెలిపారు. కడప జిల్లా సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం, తమ వారి వైద్య సహాయార్థం మరియు తమకు తెలిసిన వారిని పలకరించడం కోసం వచ్చి తమ దగ్గర ఉన్న డబ్బు సరిపోక ఇబ్బంది పడే వారికి సమయానికి ఆహార అందించాలనే ఉద్దేశంతో వారి అవస్తని గమనించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ప్రతీ వారం సుమారుగా 1000 భోజన పొట్లాలు మరియు మనిషికి 2 వాటర్ ప్యాకెట్లు పంచు తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే, రిమ్స్ లో మార్చురి వార్డ్ దగ్గర్లో గల మెంటల్ రీహాబిలిటేషన్ సెంటర్ నందు గల 70 మందికి అదనంగా భోజన పొట్లాలు పంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమ విద్యా సంస్థలో చదువుతున్నా వివిధ బ్రాంచ్ లో చదువుతున్న విద్యార్థులు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతీ వారం భోజన ప్యాకెట్ ప్యాకింగ్ మరియు వితరణ సమయానికి రిమ్స్ లో సహకరిస్తున్నారు అని తెలిపారు.

## కుందూలో గంట..గంటకు పెరుగుతున్న వరదనీరు

దువ్వూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:

శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా నిండిపోవడం అలాగే నంద్యాల, కోవెలకుంట్ల తదితర ప్రాంతాల్లో వర్షాలు రావడంతో కుందూ నదిలో గంట గంటకు నీటి ప్రవాహం పెరుగుతున్నట్లు కేసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం రాజోలి వద్ద మంగళవారం సాయంత్రం 25382 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని అన్నారు. ఉదయం సుమారు 16 వేలు ఉండగా సాయంత్రం 25382 క్యూసెక్కులకు చేరిందన్నారు. ఒక్క రోజులోనే 9వేల క్యూసెక్కుల నీరు పెరగడంతో కుందునది ఉధృతంగ ప్రవహిస్తుందన్నారు. అలాగే కుందునది ప్రక్కన ఉన్న వక్కిలేరు వంక కూడా ఎక్కువగా నీటితో ప్రవహిస్తుంది. దీంతో రెండు కలిసిన చోట ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కుందూ నదిపరివాహక ప్రాంతాలైన పెద్ద జొన్నవరం, నేలటూరు, కానగూడూరు, మాసనపల్లె గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

